:: **"సుందరకాండ పఠనం"** - కార్యక్రమ ప్రారంభంలో ... :: **(19.02.2021)**

**01.** పల్లవి : అంజనా తనయుడైన హనుమంతుడు ।
రంజితపు మతంగ పర్వత హనుమంతుడు ॥ ॥ అంజనా ॥

**02.** చరణం : రాకాసునెల్లా గొట్టి రావణుని భంగపెట్టి ।
ఆకాశము మోచె నదే హనుమంతుడు ।
చేకొని యుంగరమిచ్చి సీతకు సేమము చెప్పె ।
భీకర ప్రతాపపు పెద్ద హనుమంతుడు ॥ ॥ అంజనా ॥

**03.** చరణం : రాముని మెప్పించి మధ్యరాతిరి సంజీవి దెచ్చి ।
ఆముకొనియున్నాడు హనుమంతుడు ।
స్వామి కార్యమునకే సరి బేరువడ్డవాడు ।
ప్రేమముతో బూజగొనీ బెద్ద హనుమంతుడు ॥ ॥ అంజనా ॥

**04.** చరణం : ఉదయాస్త శైలముల కొక్కజంగగా జాచి ।
అదె సూర్యుతో జదివె హనుమంతుడు ।
యెదుట శ్రీ వేంకటేశు కిష్టుడై రామ జపాన ।
బెదవులు గదలించీ బెద్ద హనుమంతుడు ॥ ॥ అంజనా ॥

\- - -